
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 31 | 04-10-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కార్యక్రమాలు




- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు.
- భారతదేశం అనేక విదేశీ సవాళ్లని ఎదుర్కొంటున్నా.. మోదీ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని ఉద్ఘాటించారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని మిగతా 2లో

స్వదేశీ కొనుగోళ్లు నినాదంగా కాదు. ఉద్యమంలా సాగాలని ఉద్ఘాటన

భారతీయ ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్లుగా మారాలని ఆకాంక్ష

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగిలిపోకూడదని, అదొక మహోద్యమంగా మారినప్పుడే దేశం ఆర్థికంగా అగ్రస్థానానికి చేరుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులు, ఆర్గానిక్ వస్తువులను ఆసక్తిగా పరిశీలించారు.

'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి.

మన ఉత్పత్తులను మనమే వినియోగించుకుంటే, డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది" అని అన్నారు.

## భారతదేశమే అతిపెద్ద మార్కెట్...
# శాసించే స్థాయికి రావాలి

**విజయవాడలో ఖాదీ సంతను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి భారత్ ఎదగాలి**

**2047 నాటికి ఆర్థికంగా అగ్రస్థానం మనదే ధీమా**

ప్రపంచాన్ని యాచించే దశను భారత్ దాటిందని, ఇకపై ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కేవలం ఒక నినాదంగా మిగతా 2లో

"భారతదేశానికి ఉన్న అతిపెద్ద బలం, సంపద మన జనాభాయే. ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్ మన దేశమే. 'బీ ఇండియన్, బై ఇండియన్' (భారతీయుడిగా ఉండు, భారతీయ వస్తువులనే కొనుగోలు చేయి) అనే నినాదం ప్రతి ఒక్కరిలో రావాలి.




## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు



- కర్ణాటక ప్రభుత్వం మరోసారి ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడానికి సిద్ధమవుతుంటే.. సీఎం చంద్రబాబు కనీసం నోరెత్తకపోవడం దారుణమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- గతంలో 1995లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే ఇదే ఆల్మట్టి ఎత్తు పెంచడంతో రాయలసీమకు అన్యాయం జరగ్గా.. మరలా మరోసారి ఎత్తు పెంచాలన్న నిర్ణయంతో రాయలసీమతో పాటు పల్నాడు, ఒంగోలు వంటి ప్రాంతాలు ఏడారిగా మారడం ఖాయమని హెచ్చరించారు. మిగతా 2లో

## 'భారత్ అలాంటి దేశమేం కాదు.. అది అమెరికాకే ప్రమాదం'

వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు.



భారత్‌తో రష్యా సంబంధాలపై ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రభుత్వ ఒత్తిళ్లపై భారత్ ఏనాటికీ తలవంచబోదని అన్నారు. ఈ క్రమంలో అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే.. భారతదేశం ఎప్పటికీ అవమానాన్ని మిగతా 2లో

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 57 మంది మృతి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన పీస్ డీల్‌కు హమాస్ ఇంకా అంగీకరించకపోవడంతో గాజా పట్టణంలో ఇజ్రాయెల్ సైనిక చర్యలు మరింత ఉధృతమయ్యాయి. గత కొద్ది రోజులుగా గాజా ప్రాంతంలో మిగతా 2లో

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది: బిల్ గేట్స్

భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించిన బిల్ గేట్స్

ఆవిష్కరణల రంగంలో ఇండియా ఓ గ్లోబల్ లీడర్ అని కితాబు

'వికసిత భారత్ 2047' లక్ష్యానికి మద్దతుగా ప్రకటన



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, మిగతా 2లో

## రూ.1,000 కోట్లు బకాయి, కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి



- కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద దాదాపు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కేంద్ర మంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
- ఈ మేరకు ఆయన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్ సంతకాలతో కూడిన లేఖను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాశారు.

కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ చార్జీల భాగం కింద మిగతా 2లో

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం

ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణించారు.

## అలయ్ బలయ్ సంప్రదాయం కాదు..
# తెలంగాణ ఆత్మ

**తెలుగు రాష్ట్రాల సీఎంలకు బండారు దత్తాత్రేయ పిలుపు**

**ఇరువురు సమన్వయంతో ముందుకు సాగాలి : హర్యానా మాజీ గవర్నర్**

**అభివృద్ధి విషయంలో ఒకరినొకరు ఆటంకం కలిగించుకోవద్దు**

**ఎన్ని సమస్యలు వచ్చినా పరస్పరం పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలి**

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం ప్రారంభమైంది. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మిగతా 2లో






## ఐ లవ్ మోడీ అనొచ్చు కానీ ఐ లవ్ మొహమ్మద్ అనకూడదా?

- దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు.
- ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై నిరసనల నేపథ్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన ఓ సభలో ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు.

దేశంలో ఐ లవ్ మోడీ అని చెప్పడం ఆమోదోగ్యమే కానీ ఐ లవ్ మొహమ్మద్ అని చెబితే అభ్యంతరాలు వ్యక్తం అవుతాయని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఈ దేశం ఎక్కడికి వెళుతోందని ప్రశ్నించారు. యూపీలోని బరేలీలో ఐ లవ్ మొహమ్మద్ పోస్టర్లపై మిగతా 2లో




## దసరా రోజు పూలకించిన సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు.

గ్రామస్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. అన్ని విధాల అభివృద్ధి జరగాలి అని ఆకాంక్షించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గ్రామం వంగూరు మిగతా 2లో

## పంటల నష్టాన్ని
# ప్రాథమిక అంచనా వేయండి

**అది భారత్‌కు అతిపెద్ద ముప్పు**

భారీ వర్షాలు.. అధికారులకు మంత్రి ఆదేశాలివే

వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఒడిశా గోపాల్ పూర్ దగ్గర తీవ్ర వాయుగుండం పరిస్థితిపై అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు.



వ్యవసాయ, హార్టికల్చర్ ఉన్నతాధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒడిశా గోపాల్ పూర్ దగ్గర మిగతా 2లో

# క్వారీ బ్లాస్టింగ్ ల నుండి గ్రామాన్ని కాపాడండి.

**- గిరిజనులు. దళితులు. పేదలు. నిరసన**

**రోలుగుంట/ చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**
మహాత్మ నల్లరాయి క్వారీ బ్లాస్టింగ్ ల నుండి గ్రామాన్ని కాపాడాలంటూ దళితులు గిరిజనులు, పేదలు, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూమాల వేసి వినతి పత్రాన్ని ఇచ్చి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం సర్వవరం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్216. 231.232.లో 4.79 యాక్టర్ విస్తీర్ణంలో ఎల్ రాజు రోడ్డు మెటల్. బిల్డింగ్ స్టోన్ నల్లరాయి తీసేందుకు అనుమతులు పొందారన్నారు. ఈ క్వారీ ఆనుకొని రాజన్నపేట. గదభపాలెం గ్రామాల్లో 300 మంది పి వి టి జి. గదభ, భగత. దళితులు. ఇతర పేదలు జీవనం సాగిస్తూ ఉన్నారు. ఈ క్వారీ భారీ బాంబ్ బ్లాస్టింగ్ ల వల్ల 40 ఇండ్లు బీట్లు వారి పోయాయి. రామాలయం గుడి సైతం బీటలు వారి పోయింది. భారీ శబ్దానికి. టీవీలు పగిలిపోతున్నాయి. బ్లాస్ట్ చేసే సమయంలో చిన్నపిల్లల గుండెలు అదిరిపోతున్నాయనీ. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కి. నర్సీపట్నం ఆర్డీవో కి. ఫిర్యాదు చేయగా నర్సీపట్నం మైనింగ్ అధికారి. క్వారీని పరిశీలన చేశారు. ఫిర్యాదు చేసిన ఇల్లులు మాత్రం పరిశీలన చేయలేదు. రోలుగుంట మండల రెవెన్యూ అధికారి గత నెల 8 న స్వయానా బాంబ్ బ్లాస్టింగ్ తో బీటలు వారిని ఇళ్లను స్వయంగా పరిశీలించారు. నేటికీ పరిశీలన చేసిన రిపోర్టు ఉన్నతాధికారులకు పంపించలేదు. తక్షణమే పరిశీలన చేసిన రిపోర్టును ఉన్నతాధికారులకు



పంపించి తమకు న్యాయం చేయాలని. మహాత్మ గాంధీకి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. మహాత్మ నల్లరాయి క్వారీ బాంబ్ బ్లాస్టింగ్ నుండి మా గ్రామాన్ని. కాపాడి క్వారీ మైనింగ్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని గిరిజనులు దళితులు పేదలు చేతులు జోడించి వేడుకోన్నారు. తక్షణమే పరిశీలన చేసిన రిపోర్టుని బహిర్గతం చేయకపోతే నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద గిరిజనులు అంతా ఆందోళన నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి సభ్యులు బోనంగి రామ లక్ష్మి. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. మహిళా సంఘం నాయకులు ఏం కృష్ణవేణి, రైతు సంఘం నాయకులు. ఇర్ల రాంబాబు, నువ్వలా సత్తిబాబు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలపై నిర్లక్ష్యం యేలా!?

**- గిరిజనులు మనుషులు కారా!?**
**- అడవిజంతువుల పై ఉన్న ప్రేమ గిరిజనులపై లేదు!?**
**- జల దీక్ష చేపట్టిన గిరిజనులు!?**



**మాడుగుల/చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**
మేము మనుషులం కామా! అడవిలో జంతువులకు ఉన్న ప్రేమ గిరిజనులపై లేదు! ఆందోళనలు చేస్తేనే రోడ్ల నిర్మిస్తారా! అంటూ గిరిజనలు వినూత్న రీతిలో రోడ్ల కోసం ఆందోళన చేపట్టిన సంఘటన అనకాపల్లి జిల్లా లో చోటు చేసుకుంది. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలంలోని శంకరం పంచాయతీలోని అసం పూర్తిగా నిలిచి పోయిన రోడ్లను నిర్మించాలంటూ గిరిజనులు శుక్రవారం జల దీక్ష చేపట్టారు. మండలంలోని గిరిజన గ్రామాలైన తాడి వలస.గోప్పూరు.రాయిపాలెం. రాజం పేట.వెలగలపాడు. కోత్తవలస.మామిడిపాలెం. గిరిజన గ్రామాలకు రోడ్లుసౌకర్యం కల్పించి కోత్తవలస తాడివలస మామిడిపాలెం.గెడ్డలుపై బ్రిడ్జిలను.నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన గిరిజనులు శుక్రవారం తాడివలస గెడ్డలో జలదీక్ష చేపట్టారు విరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ,మండల కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి,వ్యవసా యకార్మిక సంఘం జిల్లా ఉపాద్యాక్షులు కె భవానీ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి టి దోర మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు గెడ్డలపై బ్రిడ్జిలను నిర్మించాలని ఏడు గ్రామాలకు చేందిన వందలాది మంది ఆదివాసీ గిరిజనులు మహిళలు గెడ్డలో కూర్చుని పవన్ కల్యాణ్ మాగ్రా మాలకు రోడ్లు సౌకర్యం కల్పించండి మహాప్రభో! అంటు చేతులు ఎత్తి దండం పెడుతు పెద్ద ఎత్తున నిర్సన తెలపడం చూస్తుంటే ఈ గ్రామ ప్రజలు ఎలా ఇబ్బందులు పడుతున్నారో అర్థమవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9,30 తోమ్మిది కోట్ల ముప్పైలక్షల రూపాయలతో రోడ్లు బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు,నమ్మ బలికి కోంత మేరకు పనులు చేసి, ఎన్నికలయ్యి సంవత్సంన్నర అయిన కనీసం పట్టించు కోలెదన్నారు. ఈ ప్రభుత్వం.వచ్చిన తరువాత మరల పాత పనులను రద్దు చేసి ఉపాధి హామీ, నాబార్డు నిదులతో కోత్తగా 11 కోట్లురూపాయలతో. అంచనా రూపం నుంచి నివేదికను కూటమి ప్రభుత్వనికి ప్రతి పాదనులు పంపించి నట్లు అధికారులు చేబుతున్నారని తెలిపారు. కోండనాలుకకు మందు వేస్తే వేస్తే ఉన్న నాలుక ఉడిందని గత ప్రభుత్వాన్ని,కాదని కూటమి ప్రభుత్వంకు ఓటు వేస్తే గిరిజన ప్రజలు సమస్యలు గాలికి వదిలే సారని తెలిపారు. వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిణీలను, బాలింతలను,డోలిలు కట్టి మోసుకు వెళ్ళవలసి వస్తుందని, ఆవేదన వ్యక్తపరిచారు. చిన్న పిల్లలు స్కూలుకు వెళ్ళలన్న ముసలి వారు ఆసు పత్రికి వెల్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,గోట్టి వాడ నుండి కోత్త వలస, వెలగల పాడు, గోప్పువూరు, తాడి వలస మీదుగా రాయిపాలెం, రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం, తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తె వందలాది మంది గిరిజన ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించ వచ్చునని తెలిపారు. ఎక్కడ పది ఇల్లులు ఉంటే గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామ్న ఉప ముఖ్యమంత్రి పవన్.కల్యాణ్ వాగ్దానం నెరవేర లెదన్నారు. గత సంవత్సరం,కోత్త వలస గెడ్డ 108 దాట లేక అక్కడి అక్కడె గిరిజన యువకుడు చని పోయారని తెలిపారు. తాడి వలస గెడ్డ దాటలేక గర్భిణీ గెడ్డ లోనె ప్రశ వించిందని తెలిపారు,వర్ష కాలం వస్తే గెడ్డలు దాట లెక, రోడ్లు సౌకర్యాలు లేక 108, 104 వంటి సౌకర్యాలు పూర్తిగా అందడం లేదన్నారు. 79 ఎళ్ళు స్వతంత్రంలో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు బ్రతుకులు మారడం లెదన్నారు, అడవిలో జంతువులకు,ఉన్న విలువవైన,గిరిజనులకు లేదన్నారు,వెంటనే ఈగ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని,లేక పోతే దశలు వారిగి ఆందోళనలు ఉధ్రుతం చేస్తామని గిరిజనులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో శంకరం పంచాయతీ సర్పంచ్ యస్ రమేష్, యడ్ల కోండలరావు, గోట్టురుఅప్పారావు, సాగర ఈశ్వరావం,సోలం చంద్ర, గిన్నెపల్లి సన్యాసమ్మ, సూమర్ల చంటి, గురువుల క్లిష్ట మూర్తి, సోమల నరసింహన్ మూర్తి, ఉండూరు ఈశ్వరావు,సోమల నరసింహారావు. జన్నిచిన్నారావు. సన్యాసమ్మ. సోలంమంగ కృష్ణ మూర్తి.సాగరి.ఈశ్వరరావు, యస్ రాము, వంతలగంగరాజం, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## రక్షక నిలయంలో దశమి వేడుకలు

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
శ్రీ దేవి నవరాత్రులలో భాగంగా చివరి రోజు న విజయదశమి పూజా కార్యక్రమాలు కనిగిరి డియస్పి సాయి ఈశ్వర్ యస్వంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావాలి ఎస్సై శ్రీరామ్ ఆధ్వర్యంలో దుర్గాదేవి ని తలచుకుంటూ పూజలు నిర్వహింపచేశారు. తాము చేయు ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి వడిదుడుకులకు తావు లేకుండా ఉండాలని ఆ సర్వేశ్వరుని కృపా కటాక్షము ల తో ఆయు రారోగ్య ఐశ్వర్య అభివృద్ధి కలగాలని అమ్మవారి ని శరణు కోరారు. ఈసందర్భంగా వశి స్టులు వారు డియస్పి సాయి ఈశ్వర్ యస్వంత్ వారిచే స్టేషన్ వెలుపల గుమ్మడి కాయ హారతి తీయించారు. ఈసందర్భంగా అధికారులు మరియు స్టేషన్లో పని చేయు ఉద్యోగులు ఆయురారోగ్యాలతో అష్ట ఐస్వ ర్యాలతో ఉండాలని వశి స్ట ల వారు దుర్గా దేవుని శరణు కోరారు.



## రైతు బజారు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురు నెలకొల్పిన రైతు బజారు ను కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. గతంలో ఏ శాసనసభ్యులు చేపట్టని ఈ విశిష్ట కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర తన సంకల్పం తో నెరవేర్చారు. బొడ్డు చావిడి వద్ద ఇరుకు ప్రదేశంలో కూరగాయలు కొనుగోలుకు సామాన్యులకు కష్టతరంగా ఉండేది. అలాంటి వాటికీ తావు లేకుండా వ్యాపారస్థులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రైతు బజారు ద్వారా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర తన ఆశయాన్ని నెరవేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గ ఫుర్ మాజీ ఎంపిపి నంబూల వెంకటేశ్వర్లు చెంచీరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.



## రైతు బజారు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురు నెలకొల్పిన రైతు బజారు ను కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. గతంలో ఏ శాసనసభ్యులు చేపట్టని ఈ విశిష్ట కార్యక్రమాన్ని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర తన సంకల్పం తో నెరవేర్చారు. బొడ్డు చావిడి వద్ద ఇరుకు ప్రదేశంలో కూరగాయలు కొనుగోలుకు సామాన్యులకు కష్టతరంగా ఉండేది. అలాంటి వాటికీ తావు లేకుండా వ్యాపారస్థులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా రైతు బజారు ద్వారా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర తన ఆశయాన్ని నెరవేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గ ఫుర్ మాజీ ఎంపిపి నంబూల వెంకటేశ్వర్లు చెంచీరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.



## సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్

**ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి**



ఉలవపాడు -3 రైతు సేవా కేంద్రం వద్ద కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర కూటమి ప్రభుత్వం వారు నూతనంగా మారిన జిఎస్టి స్లాబ్ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గురించి ఉలవపాడు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ట్రాక్టర్ పనిముట్లు జిఎస్టి- 18 శాతం నుండి 5 శాతం కు, ఎరువులు జిఎస్టి- 18 శాతం నుండి 5 శాతం కు, బయో పేస్టిసైడ్స్ అండ్ సూక్ష్మ ఎరువులు 15 శాతం నుండి 5 శాతం కు, స్ప్రింక్లర్ 18 శాతం నుండి 5%కు, ఇతర వ్యవసాయ అనుబంధ పరికరాములు 12 శాతం నుండి 5 శాతం కు తగ్గించడం జరిగిదని తెలియజేసారు. మండలంలో రైతుల అవగాహనా కు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రీసర్వే ను సద్వినియోగం చేసుకోండి. తహసీల్దార్.

**వలేటివారిపాలెం. ప్రజలకి చేరువ ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నయీమ్ అహ్మద్ తెలిపారు. గురువారం మండలంలోని శాఖవరం గ్రామ సచివాలయంలో రీ సర్వే పైగ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మీ గ్రామ విఆర్ఓ ని మరియు సర్వేయర్ సంప్రదించాలని అన్నారు. అనంతరంగ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ విఆర్వో రైతులు పాల్గొన్నారు

## ముత్తూట్ మనీ లిమిటెడ్ లో చోరీ యత్నం

**చీమకుర్తి ప్రజలకు చేరువ ప్రతినిధి**



మద్దిపాడు మండల కేంద్రం లోనీ ముత్తూట్ మనీ లిమిటెడ్ లో చోరీయత్నం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ కె పోలురాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 1, 2 తేదిలు దసరా సెలవులు అయినందున బ్రాంచ్ క్లోజ్ లో వుంది 1 సాయంత్రం 4 గంటలకు బ్రాంచ్లో కరెంటు సరఫరా ఆగి సీసీ కెమెరాలు పనిచేయడం మానేశాయి. ఈ శుక్రవారం యధావిధిగా10.25 న బ్రాంచ్ ఓపెన్ చేసి చూసుకొని పక్క కిటికీ అద్దం పగలగొట్టి మెస్ కట్ చేసినట్లు కనిపించిందన్నారు ,నగదు గానీ బంగారం గాని ఏమి పోలేదని ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగింది. క్లూస్ టీం మ డాగ్ స్క్వాడ్ వచ్చి ఆధారాలు సేకరించడం జరిగింద పోలీసుల తెలిపారు.

## అశోక్ కి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**కందుకూరు : ప్రజలకి చేరువ ప్రతినిధి**



రహదారి ప్రమాదంలో మృతి చెందిన ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యాయ సంఘ నేత అశోక్ కి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య, జిల్లా నాయకులు దామ అంకయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, నాయకులు ఆనందమోహన్ లు అశోక్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కష్టపడి విద్య అభ్యసించి కావలి జవహర్ భారతి కళాశాలలో ఉన్నత విద్య అభ్యసించి 2005వసంవత్సరంలో ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించి నిరంతరం విద్యార్థులను తీర్చిదిద్దటంలో ముందున్నారని అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూడా ఆయన ఉద్యమంలో ముందు బాగానే ఉండేవారని అన్నారు. 2014లో ఆదినారాయణ నేతృత్వంలో ఎస్ టి యు లో చేరి నాటి నుండి ఎస్టీయూ బలోపేతానికి నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఆయన లేని లోటు ఉద్యమానికి తీరని లోటన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## మిట్టపాలెం లో పోషణ మాసోత్సవాలు

**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**



పోషణ మహోత్సవాల సందర్భంగా కొండపి మండలం మిట్టపాలెం గ్రామంలో అంగన్వాడి పోషక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ విక్టోరియారాణి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు అమృతంగా పనిచేస్తాయని గర్భవతిగా ఉన్న తల్లులు మంచి పోషక విలువలు ఉన్న ఆహారం ఆకుకూరలు పప్పు దినుసులు కాయగూరలు తీసుకోవడం వలన వాటి పోషక విలువలు తల్లికి ఎంతగానో ఉపయోగపడతాయని సిడిపిఓ సుశీల దేవి తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా మతాబులు విక్రయిస్తే చర్యలు





**ప్రజలకు చేరువ ప్రతినిధి**
ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ,కనిగిరి సీఐ షేక్ కాజావలి , కనిగిరి ఎస్సై టీ శ్రీరామ్ వారి సిబ్బందితో కలిసి కనిగిరి టౌన్ లో పలు ఫ్యాన్సీ స్టోర్లలో తనిఖీ చేసారు. రాబోవు దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా క్రాకర్స్, మందు గుండు సామాగ్రి లను విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు, దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**ప్రజలకు చేరువ ప్రతినిధి**
నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు, టిడిపి మండల నేతలకు దసరా శుభాకాంక్షలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక ఈ దసరా ఆ దుర్గామాత ఆశీస్సులతో శుభాలు కలగాని,అన్నింటా విజయాలు సిద్ధించాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు..



# 90% శాతం పెన్షన్ పంపిణీ : మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి




**ప్రజలకు చేరువ ప్రతినిధి**
పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యెంతో ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఈ పింఛను పంపినీ కార్యక్రమములో ఇప్పటి వరకు పట్టణం లో మొదటి రోజు ఇప్పటి వరకు 90% పెన్షన్ లబ్ధిదారుణకి పంపిణీ చేయటం జరిగిందని, సచివాలయం సిబ్బంది పింఛన్ లబ్ధిదారు ఇంటికి వెళ్లి గౌరవప్రధముగా పంపిణి చేస్తున్నారనీ, ప్రతి ఒక్క లబ్దిదారునకి ప్రభుత్వం పంపిన సందేశం వినిపిస్తున్నారని తెలిపారు. సాయంత్రము పనిలకి వెళ్లి వచ్చిన వారి కి పెన్షన్ పంపినీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు .




# రామవరం పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి!

**– ఎం.పి.పి.కారం లక్ష్మీ!**

**వి.ఆర్.పురం ప్రజలకి చేరువ ప్రతినిధి**
వరరామచంద్రాపురం, మండలంలోని రామవరంపంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలని, ప్రజాప్రతినిధులు,ఎం.పి.పి, కారం లక్ష్మీ,సర్పంచ్ కారం బుచ్చమ్మ,ప్రభుత్వాన్ని,అధికారులను,డివ రాండ్ చేశారు.శుక్రవారం సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో రామవరంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడునెలలుగావరదలువస్తూపోతూఉం డటంతో ప్రజలు పనులు లేక నానా ఇబ్బందులు పడ్డారని వారికి తక్షణమేబియ్యం,నిత్యవసరసరుకులుతో పాటువిపత్తులనష్టపరిహారం అందించాలని కోరారు. సెప్టెంబర్ సెప్టెంబర్ నెల 20వ తారీకునుంచి రహాదారులు నిలిచిపోవడంతో భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక దగ్గరలో వరద ప్రవహించిందనిరైతులు వరి పంట వేయటంతో వారం రోజులుగా పొలాలలో నుండి వరద తగ్గకపోవడంతో వరి కుళ్ళిపోయి పనికిరాకుండాపోయిందని,ఆవేదన వ్యక్తంచేశారు.అధికారులు వరి పొలాలను సర్వేచేసి నష్టంవివరాలను పైస్థాయి అధికారులకు తెలిసేలా!చేయాని సూచించారు.గోదావరి నదికి వచ్చిన వరదల కారణముగా విపత్తుల నిర్వహాణశాఖ ద్వారా,ఉపద్రవాలుసంబవించినప్పుడు ప్రజలకు సహాయంగా కుటుంబకు ఆర్థికముగా సహాయము అందించుటకు



కృషి చేయాలన్నారు.ప్రతి కుటుంబానికి బియ్యం,నిత్యావసర సరుకులు, అందించాలని డిమాండ్ చేశారు. ఈక్రాపుచేసి రబిపంటకు అవసరమైనవిత్తనాలు,ఎరువులు, రెండవవిడత అన్నాధాత సుఖీభవ అర్హులైన రైతుకుటుంబాలకు అందించాలన్నారు.స్థానిక వ్యవసాయసహాయక అధికారి, స్థానిక వి.ఆర్.వో,చొరవ తీసుకొని రైతులకున్యాయం జరిగేలాచూడాలన్నారు.సి.పి.ఎం!పార్టీ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అర్ధగంట పాటు ధర్నాకార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ మండల నాయకులు కారం సుందరయ్య, వడ్లది రమేష్, నాయకులు కుంజా నాగిరెడ్డి, ఆసు. లక్ష్మయ్య, సుధీర్, రైతులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పోషక మాసోత్సవ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోండి సూపర్వైజర్ సునీత.



**వలేటివారిపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి**
8వ రాష్ట్రీయపోషణ మహా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. వలేటివారిపాలెం టు సెక్టార్ లో సిడిపిఓ కే ఉషారాణి సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన అయ్యవారిపల్లి అంగన్వాడి సెంటర్లో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ సుపోషిత్ భారత్ సక్ష్యం భారత్ ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురుషులను కూడా భాగస్వామ్యం చేసి ప్రతి కుటుంబంలో బాల్యం నుండి వృద్ధుల వరకు అందరూ సమతుల ఆహారం తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య జీవన శైలిని మార్చుకోవాలని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను వాడాలని మనకు మన చుట్టూ గ్రామాలలో లభించే ఆకుకూరలు పండ్లు వినియోగించుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో లభించే పౌష్టిక ఆహారమును లబ్ధిదారులందరూ సద్వినియోగించుకోవాలని గర్భవతులకి బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత ఏఎన్ఎం విజయ కుమారి ఆశ ధనలక్ష్మి స్కూల్ హెడ్మాస్టర్ డి సుజాత టీచర్లు వెంకట్రావు రజిత అంగన్వాడి వర్కర్స్ సుమలత కోటేశ్వరి అంగన్వాడి హెల్పర్ శిరీష గ్రామస్తులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన మాల్యాద్రి.

**వలేటివారిపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి**
వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామం లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో 10లక్షలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రిశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కందుకూరు నియోజకవర్గం లో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు చెరువు పల్లి సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు,చెరువుపల్లి పెద మాల్యాద్రి, చెరువుపల్లి హనుమంతురావు, చొప్పర



బ్రహ్మయ్య,ముతకని వెంకట్రావు, ముతకని రవణయ్య, జల్లి మధు, చుండి బ్రహ్మయ్య,బోడ చిరంజీవి, బోడ అంజిబాబు,ఇరుపని అంకయ్య, ఇరుపనిలక్ష్మీనరసింహం,ఇరుపని లక్ష్మయ్య, ఇరుపని వెంకన్న, చెరువుపల్లి మల్లికార్జున,చెరువుపల్లి అశోక్ పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో రైతులకు భారీ ఊరట ఏఓ వెంకటేష్





**మద్రిపూడి ప్రజలకు చేరువ ప్రతినిధి**
మద్రిపూడి మండల%శీ% లో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ "అను కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సి హెచ్. వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకే కాకుండా మన రైతుంగాని మేలు చేస్తుందని తెలియజేసారు. డ్రోన్లు,ట్రాక్టర్, టైర్లు , విడిభాగాలు, జీఎస్టీ 18% నుండి 5%,వ్యవసాయ ట్రాక్టర్ లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, వ్యవసాయ యంత్రాలు, ఆక్వాకల్చర్ పరికరాలు, 12 రకాల బయోపేష్టిసైడ్స్, పాల క్యాన్లను 12% నుండి 5% కు తగ్గించటం వలన రైతు కూలీల కొరత వలన ఇబ్బంది పడుతున్న రైతులను యంత్రికరణ వైపు మళ్లే ప్రోత్సహం గా ఉపయోగపడుతుందని తెలియజేసారు. అగ్రికల్చర్ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ట్రాక్టర్ల ద్వారా ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి రైతులకు తగ్గిన జీఎస్టీ ల గురించి వివరించి కరపత్రాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో రైతులు,మండల నాయకులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.